1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com

గ్రూప్-2 పరీక్షా సరళిని పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్లగొండ పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం మొదటి రోజు జరిగిన గ్రూప్ -2 పరీక్షా సరళిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పూర్తి భద్రత కల్పించాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలుచేశారు. పటిష్ఠ పోలీసు భద్రతతో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో గ్రూప్-2 పరీక్షా నిర్వహణ. జరిగిందని ప్రకటించారు. ఆయన వెంట నల్లగొండ డిఎస్పి శివరామిరెడ్డి ఉన్నారు.

సర్దార్ వల్లభాయి పటేల్ 74వ వర్ధంతి

నవతెలంగాణ-హాలియా



అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో భారత తొలి హెూంశాఖ మంత్రి, తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 74వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ దేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర్య అనంతరం దేశాభివృద్ధికి ఎంతో కృషి చేశారని, వారి జీవితం యువతకు స్పూర్తిదాయకం అని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వేమా సత్యనారాయణ, కందుల మల్లికార్జున రావు, మల్లెల ధర్మారావు, సంకుసత్యనారయణ, కందుల రాంబాబు, కందుల విశ్వేశ్వర రావు, తిరుపతయ్య, అమ్మిశెట్టి నరసింహ రావు, శ్రీనివాస్ రావు, కందుల కళ్యాణ్, ఐలా ధనుంజయ్ పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

- భారీ సంఖ్యలో అభ్యర్థులు గైర్హాజర్
- పరీక్షాకేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్
- నారాయణ్ అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం గ్రూపు -2 పరీక్షలు పక్కాడ్బందీ ఏర్పాట్ల నడుమ ప్రారంభ మయ్యాయి. మిర్యాలగూడ పట్టణం, మండలంలో 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు పేపర్-1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరగగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్-2 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



పరీక్ష హాలులోనికి పంపే ముందు అభ్యర్థులకు మెటల్ డిటెక్టర్‌తో తనిఖీలు చేసిన తదుపరి పరీక్ష హాలులోకి అనుమతించారు. 28 కేంద్రాలలో మొత్తం 7,941 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్-1 పరీక్షకు 3086 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనారు 4855 మంది అభ్యర్థులు గైర్హాజరైనారు. పేపర్- 2 పరీక్షకు 3062 అంది అభ్యర్థులు పరీక్షలు రాయగా 4879 అభ్యర్థులు పరీక్షకు రాయలేదు. మిర్యాలగూడలోని 28 కేంద్రాలలో భారీ సంఖ్యలో అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షకు గైర్హాజరు కావడం గమనార్హం.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మిర్యాలగూడ పట్టణమండలంలో గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి తనిఖీ చేశారు. ఆయన వెంట తహసిల్దార్ హరిబాబు, రీజినల్ కోఆర్డినేటర్ వెంకటరమణ, రూట్ ఆఫీసర్లు మండల విద్యాధికారి బాలు నాయక్, డి. ధర్మా నాయక్, కొర్ర కృష్ణ కాంత్ నాయక్, శివకుమార్, జాయింట్ రూట్ ఆఫీసర్లు, సీఐ నాగరాజు, ఎస్సై లు శోభన్ బాబు, వీరశేఖర్, సుధీర్ నరేష్, శేఖర్, రూరల్ ఎస్సై పి లోకేష్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ నాగరాజు, పోలీస్ ఆఫీసర్లు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతాంగ పోరాటాలను అణిచివేయడం మానుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి

కేంద్ర ప్రభుత్వం రైతాంగ పోరాటాలను అణచివేయడం మానుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గతంలో రైతు చట్టాలను తీసుకొచ్చినప్పుడు గల్లీ నుండి ఢిల్లీ వరకు రైతులు అనేక నిర్బంధాలు, అటుపోట్లు, దాడులు జరిగినా కూడా నిద్రాహారాలు మాని వీరోచిత పోరాటం చేసి రైతు నల్ల చట్టాలను ఉపసంహరించుకునే వరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాడారని గుర్తు చేశారు. తద్వార వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఆ చట్టాలను ఉపసంహరించుకుందన్నారు. కానీ అది ప్రకటనల వరకే పరిమితం చేసి మళ్ళీ రైతులను కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కోసం ప్రభుత్వాలపై ఆధారపడడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి మద్దతు ధరల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి పని దినాలను పెంచి, దినసరి వేతనాలను పెంచాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. తక్షణమే రైతు



భరోసా, రెండు లక్షల రుణమాఫీ ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. ఇండ్లు లేని పేదలకు గుర్తించి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సొంత స్థలం లేని వారికి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులు,పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్, పఠాని శ్రీను, జూకూరి నాగయ్య, అయితగాని విష్ణు, గడగోజు వెంకటాచారి, ఊరుగొండ శ్రీను పాల్గొన్నారు.

విధులుకు నిల్.. జీతం ఫుల్..!

- కాంప్లెక్స్ హెచ్ఎం ,ఎంఈఓల చేతివాటం ఇష్టా ఎగనామం పెడుతున్న ఉపాధ్యాయులు
- పాఠశాలకు ఎగనామం పెట్టేవారికి ఫుల్ శాలరీ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తప్పటడుగుల నుంచి తప్పించాల్సినవారే తప్పుటడుగులు వేస్తున్నారు. పిల్లలను సక్రమమార్గంలో నడిపి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన వారే విధులకు ఎగనామం పెడుతూ వక్రబుద్ధి ప్రదర్శిస్తు న్నారా ? అంటే అవుననే సమాధానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఆశించిన మేర ఉపాధ్యాయులు అంతటిస్థాయిలో పనిచేస్తున్నారా ? అంటే సమాధానం వెతుక్కోవాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఒకవైపు కృషిచేస్తుంటే మరో వైపు తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికల్ కాంప్లెక్స్ పరిధిలోని నాయకుని తండాలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు జులై నెలలో మూడు నాలుగు రోజులే విధులకు హాజరయినట్లు సమాచారం. పాఠశాలల అభివృద్ధికి పాటుపడాల్సిన ఉపాధ్యాయులే పాఠశాలకు ఎగనామం పెట్టి పాఠశాలలను మూతపడేలా చేస్తున్నారు. అయినా పాఠశాలలకు ఎగనామం పెట్టిన ఉపాధ్యాయులని మందలించి చర్యలు తీసుకోవలసిన విద్యాధికారి వాళ్లను మందలించకుండా వారికి పూర్తి శాలరీ వచ్చేలా చేస్తూ నీకింత, నాకింత అనే ధోరణిలో వాళ్ళని ప్రోత్సహిస్తున్నారన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండా పూర్తి శాలరీ తీసుకోవచ్చు అన్న ధీమాతో



పాఠశాలలకు ఎగనాం పెడుతున్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సరిగా రాకపోవడంతో విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపడానికి వెనకాడుతూ ప్రయివేటు పాఠశాలలకు పంపుతున్నారు.ఇలాంటి ఉపాద్యాయులు విద్యాధికారుల పై ప్రభుత్వం ఎలాంటిచర్యలు తీసుకొంటుందో వేచి చూడాలి.

ఎంఈఓ చేయమంటేనే ఫుల్ శాలరీ చేశాను: హెచ్ఎం

ఎంఈఓ శ్రీనివాస్ నాయకునితండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తావుర్యాకి ఫుల్ శాలరీ చేయమంటేనే తాను ఫుల్ శాలరీ చేశానని కాంప్లెక్స్ హెచ్ఎం సుహాసిని తెలిపారు.

రూ.1.15 కోట్లతో దేవాలయ నిర్మాణం

నవతెలంగాణ-దామరచర్ల



బంజారాల ఆరాధ్య దైవం కల్లెపల్లి బంగారు మైసమ్మతల్లి దేవాలయ నిర్మాణం ముమ్మరంగా కొనసాగుతోందని దేవాలయ ఛైర్మెన్ దీరావత్ దస్సురీ నాయక్ అన్నారు. ఆదివారం బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్ దేవాలయ సందర్శన, ప్రత్యేక పూజల అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ దేవాలయ నిర్మాణాన్ని అత్యంత ఆధునిక టెక్నాలజీతో నిర్మిస్తానని చెప్పారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు గాను ఎంత మంది భక్తులు వచ్చిన దర్శించుకునేందుకు సువిశాలంగా నిర్మిస్తున్నామని తెలిపారు. దేవాలయ నిర్మాణానికి నిధులు సరిపోకపోతే అవసరమైతే ప్రజాప్రతినిధులు, బంజారా ఉన్నతాధికారులు, బంజారా నాయకుల నుండి నిధులు సేకరించి పూర్తి చేస్తామని చెప్పారు. పారిశుధ్య నివారణా కోసం సిబ్బందిని ఏర్పాటు చేశామని ఎప్పటికపుడు శుభ్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, పూజారులు మాన్య నాయక్, వెంకటేశ్వర్లు, కిషన్, రమేష్ వున్నారు.



డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో న ల్గొండలో గ్రూప్-2 పరీక్ష సంద ర్భంగా ఆదివారం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పోరాటాల ఫలితంగా జరుగుతున్న పరీక్షల సందర్భంగా నిరుద్యోగులకు సహాయకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు.సుదూర ప్రాంతాల నుంచి వెళ్లి వచ్చిన అభ్యర్థులతో పరీక్షాకేంద్రాలను తెలియజేసి సహకరించడం జరిగిందన్నారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పామన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నల్లగొండ పట్టణ నాయకులు కర్లపూడి రాము,బండ మహేష్, బోగారి సుకుమార్, అనిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం చం దుపట్ల గ్రామంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో సోమవారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభంకానున్నట్లు ఆలయ ఛైర్మెన్ మేడవరపు కిషన్‌రావు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు శ్రీరంగ నాథుడిని గోదాదేవి ని స్మరిస్తూ చేసిన పాశురాలు పఠించి, తిరుప్పావై వేడుకలను జరిపించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలు వచ్చే నెల 14వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ధనుర్మాస ఉత్సవాలకు ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

అన్నప్రసాదానికి సహకరించిన దాతలకు ఎమ్మెల్యే అభినందనలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 26వ రోజు శనివారం నిర్వహిస్తున్న మహా అన్న ప్రసాద వితరణలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసి స్వాములకు సేవ చేసారు. అనంతరం స్వాములలో మాట్లాడి కార్యక్రమ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహా అన్నప్రసాద కార్యక్రమానికి స్వతహాగా ముందుకు వచ్చి సహకరిస్తున్న దాతలకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటలకు అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి స్వామి వారి కలషం ఊరేగింపుగా గుడిపాటి నవీన్ ఇంటికి వచ్చి



అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు, అయ్యప్ప స్వాములు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం

నవతెలంగాణ-మునుగోడు

గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల ముత్యాలు అన్నారు. ఆదివారం మండలంలోని కల్వకుంట గ్రామంలో సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజాభిప్రాయాలను తెలుసుకుంటూ పలు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుంట గ్రామానికి నాణ్యతగల పక్కా రోడ్డు ఉన్నప్పటికీ బస్సుసౌకర్యం లేక విద్యార్థులు బడికి పోవాలన్న , గ్రామంలోని ప్రజలు ఇతర అవసరాలకు వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలల్లో ప్రయాణం చేయాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. కల్వకుంట్ల నుంచి వెల్మకన్నె వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించి గోడ నిర్మాణం చేపట్టాలని, పాతఊరు నుంచి వెంకటేశ్వర్లగూడెం వరకు స్తంభాలను ఏర్పాటు చేసి వీధిలైట్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. కట్టవారి బోరు దగ్గర్నుంచి బీటీరోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు.పాలకులు మారుతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల బతుకులు మారడం లేదన్నారు. గ్రామంలో పైన పేర్కొన్న సమస్యల మీద అనేక మార్లు అధికారులకు విన్నపాలు చేసినా, ధర్నాలు చేసినా స్పందనలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి పగిళ్ల మధు, అయితగోని యాదయ్య, బొందు పెద్దఅంజయ్య, పగిళ్ల అంజయ్య, నారగోని సైదులు, పగిళ్ల యాదయ్య, సింగపంగా లింగయ్య, డీవైఎఫ్ఐ నాయకులు కట్టలింగస్వామి, కట్ట వెంకన్న, కట్ట ఆంజనేయులు, జిల్లపల్లి శివ, నారగోని పవన్, సింగపంగా దినేష్, గ్రామ ప్రజలు నకరికంటి శేఖర్, సింగపంగా ముత్తయ్య, షేక్ ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ స్వామి జయంతి



నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా మందిరంలో ఆదివారం శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి, సాయి స్వాముల మండలం పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, సభ్యులు నోముల గోవిందరాజులు, వలిశెట్టి స్వప్న, జొర్రిగల శ్రీనివాస్, వలిశెట్టి భిక్షం, కందగట్ల రమ, సాయి స్వాములు కూరెళ్ల శ్రీనివాస్, సైదులు, సురేందర్‌రెడ్డి, బాల గణేష్, ఆలయ పూజారులు దుర్గి మురళీధరశర్మ, పగిడిమర్రి నవీన్‌శర్మ పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యునిగా ఆర్ కృష్ణయ్య ఎన్నిక పట్ల కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణన్నను బీజేపీ తరఫున రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు నలగొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. నలగొండ గడియారం సెంటర్లో మహాత్మ జ్యోతిరావు పూలే వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాంబులు కాల్చి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణుయాదవ్, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్‌గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, బెస్తసంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ



విజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, అధికార ప్రతినిధి పుట్ట వెంకన్నగౌడ్, వీరమల్లు నాగరాజుగౌడ్, షర్బుయాదగిరి ,వల్ల కీర్తి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కుకుడాల ఏడుకొండలు, హలో చంద్రయ్య, చిట్టిమల్ల దశరథ, సిరబోయిన వెంకన్న యాదవ్, తిరుపతయ్యగౌడ్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్, జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు తుంగతుర్తి శంకరాచారి, పగిళ్ల కృష్ణ, కర్నాటి మచ్చగిరి, పి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హామీలిచ్చి యువతను మోసం చేసిన ప్రభుత్వం

- డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రూప్-2 అభ్యర్థులకు హెల్ప్ లైన్ సెంటర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నికల ముందు నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడవత్ రవి నాయక్ ఆరోపించారు. ఆదివారం సోమవారం జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు అనుమానాలు నివృత్తి చేయడంతో పాటు పరీక్ష కేంద్రాల అడ్రస్ తెలిపేందుకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హెల్ప్ డెస్క్ ను అనేక మంది అభ్యర్థులు వినియోగించుకున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి అరకొర ఉద్యోగాల నోటిఫికేషన్ లతో సరిపెట్టుకోవడం తగదన్నారు. గత అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన జాబ్ క్యాలెండర్ లో ఖాళీ పోస్టుల సంఖ్య తెలపకపోవడం వల్ల ఖాళీ పోస్టుల భర్తీ ఏ



విధంగా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ హెల్ప్ లైన్ సెంటర్ కు మద్దతు తెలిపి పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ, ఐద్వా నాయకురాలు పాదూరు గోవర్ధన,అరుణ లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పఠాని శ్రీను,పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యం.డి వదూద్, పల్లా భిక్షం, జిల్లా నాయకులు రామ లింగయ్య, పట్టణ నాయకులు జీలకర నాగరాజు పాల్గొన్నారు.

ఆత్మబంధు-ఎప్పటికీ మీతోనే

- ప్రతిరోజూ ప్రజలతో మమేకమవుతున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అన్నివిధాలా అండగా వుంటూ ఆపదలో ఆదుకుంటున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి అంత్యక్రియలు అనంతరం ఆత్మబంధు కార్యక్రమం ద్వారా ఆదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలో గల వివిధ గ్రామాల్లో నివసించే పాల్తి సర్దార్ త్రిపురారం మండలం పాల్తితండా, గుండాల రావులమ్మ, నిడమానూరు మండల కేంద్రములో అనారోగ్యంతో మృతి చెందారు.ఆ కుటుంబాలకు అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కోక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున పంపించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందివున్న



నిరుపేద కుటుంబాలకు మన ఆత్మబంధు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించాలని కోరారు.ఈ ప్రపంచంలో అన్నదానం, రక్తదానం.ఈ రెండింటికి అవినాభావ సంబంధం ఉందన్నారు.ఏది లేకపోయినా మనిషి మనుగడ సాధించలేడని, ఈ దానాలు చాలా ముఖ్యమైనవన్నారు. నలుగురిని ఆదరిద్దామనే సదుద్దేశంతో ఈ ఆత్మబంధు కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యంగా వచ్చారు.. వెనక్కి పంపారు

- పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ప్రారంభమైన గ్రూప్-2 పరీక్షలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం గ్రూపు-2 పరీక్షలు పక్కాడ్బందీ ఏర్పాట్ల నడుమ ప్రారంభమయ్యాయి. మిర్యాలగూడ పట్టణం, మండలంలోని 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు పేపర్ -1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరగనుంది. అభ్యర్థులకు మెటల్ డిటెక్టర్‌తో తనిఖీలు చేసిన తదుపరి కేంద్రంలోకి అనుమతించారు. పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులు ఉదయం 9:30 గంటలకే పరీక్ష కేంద్రాల్లోకి చేరుకోవాలనే నిబంధన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పెట్టారు. ఉదయం 9:30 కు "ఒక్క నిమిషం" దాటిన పరీక్ష కేంద్రం లోపటికి పంపడం జరగదని నిబంధన ఉన్న విషయాన్ని పబ్లిక్ సర్వీస్ కమిషన్ విస్తృత ప్రచారం నిర్వహించి సమాచారాన్ని అభ్యర్థులకు తెలియజేసింది. అయినప్పటికీ మిర్యాలగూడ పట్టణంలోని



మీనా ఇంజనీరింగ్ మహిళా కళాశాల పరీక్ష కేంద్రం వద్ద 9:30 గంటలు దాటిన తదుపరి ఆలస్యంగా సుమారు ఏడుగురు అభ్యర్థులు రాగా వారిని అధికారులు, రూట్ ఆఫీసర్ మిర్యాలగూడ రూరల్ ఎస్సై పి. లోకేష్ అనుమతించలేదు. అభ్యర్థులు పరీక్ష కేంద్రం వద్ద నుంచి వెనక్కి వెళ్లారు.



మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

ప్రమాద వశాత్తు విద్యు ద్ఘాతంతో మరణించిన నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన జాల చిన్నమల్లయ్య మృతదేహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను ఓదార్చారు అనంతరం మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన కట్టంగూర్ మండలం చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన శిరస్సు వెంకన్న మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామానికి చెందిన నలమాద కృష్ణ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు.

విద్యుద్ఘాతంతో ఒకరు మృతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం మంగ ళపల్లి గ్రామానికి చెందిన జాల చినమల్లయ్య మేకల కాపరి ఆదివారం ప్రమాదవశాత్తు విద్యు దాఘాతానికి గురై మృతి చెందాడు. గ్రామంలోని కాటమయ్య గుడి సమీపంలో మేకలకు సింగిల్ ఫేస్ ఎర్త్ వైరు తగిలి కరెంట్ షాక్‌కు గురి కాగా వాటిని రక్షించే క్రమంలో మల్లయ్య మృతి చెందాడు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com

వీరాచారికి జాతీయ సాహితీ సేవా పురస్కారం



నవ తెలంగాణ-సూర్యాపేట

ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా మంత్రాలయంలో ఆదివారం పరిమళ విద్యా నికేతన్‌లో 142వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. 32 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక తెలుగు సంస్కృతి సామాజిక సేవా సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని విశిష్టతను ప్రతిబింబించేలా సాహిత్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త డా.పోతుగంటి వీరాచారి పాల్గొని కవిత గానం చేశారు. ఈ కార్యక్రమంలో వీరాచారిని అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి గార్ల చేతుల మీదుగా జాతీయ సాహితీ సేవా పురస్కార పత్రాన్ని అందజేసి ఘనంగా శాలువతో సత్కరించి మెమోటో ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కమిటీ అధ్యక్షురాలు నాగ జ్యోతి, సువర్ణ జోషి పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి



నవతెలంగాణ-మునగాల

అర్హులైన పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి పేదలను ఆదుకో వాలని సీపీఐ(ఎం) నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సందర్భంగా వివిధ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని వాగ్దా నం చేసి నేటికీ సంవత్సరకాలం అవుతుందన్నారు. నేటికి అనేక మంది పేదవాళ్లు నేటికీ పూరి గుడిసెలోనే జీవనం సాగిస్తున్నారని గుర్తుచేశారు. ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, శాఖ కార్యదర్శి సైదులు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, వైస్ సర్పంచ్ రావులపెంట బ్రహ్మం, మిట్టగనుపుల సైదులు, ములకలపల్లి సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

పద్మమ్మ పయనం.. అభివృద్ధివైపు





- ఏడాది పాలనలో పరుగులు పెట్టిన కోదాడ అభివృద్ధి
- నాన్ ఆయకట్టు ప్రాంతమైన మోతె మండలానికి సాగు, తాగునీటి సమస్యలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తా
- రూ.1,007.91 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు
- ఏడాది పాలనలో సస్యశ్యామలంగా మారిన కోదాడ ప్రాంతం
- వివాదాలు, విమర్శలకు దూరం.. అభివృద్దే ఆ మహిళా ఎమ్మెల్యే ధ్యేయం
- అవినీతి మరక అంటని నాయకురాలు.. ఆడబిడ్డలకు అన్యాయం జరిగితే మాత్రం కన్నెర్ర
- అక్రమ దందాలు, అవినీతిపై ఉక్కుపాదం

విమర్శలు చేయకుండా, కక్షపూరిత రాజకీయాలకు తావు ఇవ్వకుండా.. పొగడ్తలకు పొంగిపోకుండా.. విమర్శలకు కుంగిపోకుండా.. మాటలతో కాకుండా తన అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతూ కోట్ల రూపాయల నిధులతో కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తూ, రాష్ట్రంలోనే కోదాడకు ప్రత్యేకమైన గుర్తింపు తీసుకువచ్చేలా ఆ ఎమ్మెల్యే చేస్తున్న కృషి నిజంగా అభినందనీయం. గంజాయికి అడ్డాగా, అక్రమ రేషన్ బియ్యం, సరిహద్దులు దాటుతూ.. కోదాడకు అవినీతిమరక అంటిన నేపథ్యంలో.. పగ్గాలు చేపట్టి, పగోడిని సైతం మెప్పించేలా తన ఏడాది పాలనలో నియోజకవర్గ ప్రజల చేత అభివృద్ధి అంటే ఇదేనని, ఒక గ్రేట్ లీడర్ అనిపించుకుంటూ ముందుకు కొనసాగుతున్న మహిళా నేత.. మన కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి. ఆమె నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తాననంటున్న నలమాద పద్మావతి రెడ్డితో గడిచిన సంవత్సర కాలంపై నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-కోదాడ టౌన్ (సోమపంగు గణేష్)

గత పాలనకు భిన్నంగా..

గత పాలకుల పాలనలో కోదాడ అవినీతి అడ్డాగా మారిందని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడి గంజాయి, మట్టి దందా, రేషన్ దందా, సిండికేట్, కళ్యాణ లక్ష్మి మొదలుకొని గత ప్రభుత్వంలో అందిన ప్రతి సంక్షేమ పథకానికి కమీషన్ల పేరుతో అడ్డగోలుగా దోచుకుని తింటూ ప్రజలను పట్టి పీడించి భయభ్రాంతులకు గురిచేసారని పట్టణ ప్రజలు బలమైన ఆరోపణలు చేశారు. అవే ప్రధాన అస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్లి కోదాడను అవినీతి రహితంగా మారుస్తానని హామీ ఇచ్చి ఎన్నికల్లో ఎవరూ ఊహించని మెజార్టీతో అపూర్వ విజయం సాధించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.. అన్నమాట ప్రకారం ఏడాది కాలంలో గంజాయి, మట్టి, రేషన్ సిండికేట్ దందాలను పూర్తిగా అరికట్టింది. ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలలో ఎక్కడా ఒక్క రూపాయి సొంత పార్టీ వాళ్లు తీసుకున్నట్టు తెలిస్తే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసేందుకు కూడా ఆమె వెనకాడనని హెచ్చరించడంతో నాయకులు ఎవరూ కూడా ప్రజల నుండి ఒక్క రూపాయి ఆశించడం లేదని నియోజకవర్గ వ్యాప్తంగా వినిపిస్తున్న వినికిడి. తన పేరు చెప్పుకొని దందాలు చేస్తే ఎంత పెద్ద నాయకుడైనా పక్కన పెట్టేస్తానంటూ అంతరంగీకంగా నాయకులకు హెచ్చరికలు జారీ చేసింది. దీంతో నాయకులు ఎవరూ కూడా ఆ సాహసం చేయటం లేదు. పని ఒత్తిడి వల్ల ఆడబిడ్డ పెళ్లికి హాజరుకాలేక పోవచ్చు ఏమోకానీ.. ఆడబిడ్డకు అన్యాయం జరిగిందంటే మాత్రం కన్నెర్ర చేసి తక్షణమే న్యాయం చేసినంతవరకు పోరాడే నేపథ్యం ఆమెది. ప్రతి సమావేశంలో మహిళలకు తప్పనిసరిగా ప్రత్యేకమైన స్థానం ఉంటుందని, ఆమె నిర్మొహమాటంగానే చెబుతారు. మహిళా ఎమ్మెల్యేగా మహిళలకు ప్రత్యేకమైన స్థానం కల్పించిందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

అభివృద్ధికి పెద్దపీట వేశాం..

గత పాలకుల మాదిరిగా అభివృద్ధి చేసేందుకు కూడా అడ్డగోలుగా కమీషన్లు తీసుకునే నేపథ్యం తనది కాదని, సంక్షేమమే ధ్యేయంగా ప్రతి రూపాయి ఖర్చుచేస్తూ ముందుకు కొనసాగాలని, కోదాడకు రాష్ట్రంలోనే మంచి గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వంతో కొట్లాడి కోట్ల రూపాయల నిధులు తీసుకొస్తున్నాం.

నియోజకవర్గంలో గతంలో మిషన్ భగీరథ పేరుతో ఉన్న సీసీ రోడ్లను తవ్వేశారు. వాటిని బాగు చేయలేదని, నేను వచ్చిన ఈ ఏడాది కాలంలోనే రూ.1,007.91 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టా. కోదాడ పట్టణంలో రోడ్లను బాగు చేస్తున్నాం. రూ.450 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సిస్టంను ఏర్పాటు చేయబోతున్నాం. రూ.300 కోట్లతో యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్కు శంకుస్థాపన, రూ.47.64 కోట్లతో ఎత్తిపోతల పథకం మంజూరు, రూ.5.30 కోట్లతో ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకం మరమ్మతులు, రూ.14.62 కోట్లతో కోదాడలో సీసీ రోడ్లు డ్రెయినేజీల నిర్మాణం, రూ.15 కోట్లతో బీటీ రోడ్ల ఏర్పాటు, రూ.54 కోట్లతో రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణం, రూ.25.80 కోట్లతో తాగునీటి సరఫరా పనులు, రూ.9.49 కోట్ల ఎస్ఎఫ్ నిధులతో రోడ్లకు ప్రతిపాదనలు. అన్ని గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తా. ఏడాదిలోనే రూ.వెయ్యి కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశామని, ఇంకా మరిన్ని పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా తెలిపారు.



భవిష్యత్తు ప్రణాళికలివే..

రానున్న కాలంలో కోదాడలో స్పోర్ట్స్ కాం ప్లెక్సు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ప్రతి గ్రామాన్ని ఒక స్పోర్ట్స్ విలేజ్‌గా మార్చాలన్నది నా ఆలోచన. అంగన్వాడీ నుంచి మొదలుకొని 12వ తరగతి వరకు పిల్లలకు సులభంగా స్పోర్ట్స్ యాక్సెస్ ఉండేలా చేయాలన్నదే లక్ష్యం. హెల్త్ ఈజ్ ఎవ్రీథింక్ అనేది స్కూల్ సిలబస్లో లేదు. వాటిని గ్రామీణ పిల్లలకు అందుబాటులోకి తెస్తే వారు శారీకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతున్నారు. అలాగే కోదాడలో వైద్య సదుపాయాలతో మంచి డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నా. ఇక ఆంధ్రా నుంచి వస్తుంటే రాష్ట్రానికి కోదాడ ఎంట్రెన్స్ పాయింట్ కాబట్టి కోదాడ పట్టణాన్ని అన్ని రకాల సదుపా యాలతో వరల్డ్ క్లాస్ టౌన్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. చిలుకూరు దగ్గర ఇంటిగ్రేడెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఇప్పటికే శంకుస్థాపన చేశామని త్వరలోనే పనులు మొదలు పెడతామని తెలిపారు. ప్రత్యేకంగా రూ.10 కోట్ల ఎస్ఎఫ్ నిధులతో అభివృద్ధి చేయబోతున్నాం. స్కూల్స్, కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలు భవనాలు మంజూరు చేయించా. మరమ్మతులు కూడా చేయిస్తున్నా. ప్రతిస్కూల్లో టాయిలెట్స్ ఉండేలా చర్యలు చేపడుతున్నా. ఏ ఊరికి రోడ్లు అడిగినా ఇస్తున్నా. ఇంకా చేయాల్సిన పనులు ఉన్నాయి వాటిని తప్పకుండా రాబోవు నాలుగేళ్లలో పూర్తి చేస్తాను.

తాగు, సాగునీరు అందించేలా ప్రణాళిక

కోదాడ ప్రాంత ప్రజలు తాగు, సాగునీరు విషయంలో ఎటువంటి ఇబ్బందులు పడవద్దని, పూర్తిస్థాయిలో చివరి పంట భూములకు సైతం నీటిని అందించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ప్రణాళికను రూపొందిస్తున్నట్లుగా తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యేగా సాగునీటి కోసం ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ నుండి పాదయాత్ర చేపట్టి నాన్ ఆయకట్టు అయినటువంటి మోతే మునగాల మండలాలకు తాగు సాగు నీరు ఇవ్వాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేసిన సంగతి గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండడం, తన భర్త భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండడంతో తప్పనిసరిగా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల పంటలు ఎండిపోకుండా నీరందించడం, అన్ని గ్రామాల్లో తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోనే ప్రణాళికను సిద్ధం చేస్తున్నా.. ఆ ప్రణాళిక అతి త్వరలోనే కార్యరూపం దాల్చుతుంది.

తండాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..

కోదాడ నియోజకవర్గంలో గిరిజన తండాలు ఎక్కువగా ఉన్నాయి. వాటి అభివృద్ధికి ప్రత్యేకమైన దృష్టి సారించా. గత పాలకులు తండాలను అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహించారు. మా పాలనలో మారుమూల తండాలను కోదాడ పట్టణంతోపాటు పోటీపడే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తా. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు లేకుండా, గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ, పార్టీలో ఉన్నవారికి వచ్చిన వారికి తగిన స్థానం కల్పిస్తూ, రాబోవు స్థానిక సంస్థలలో కూడా కోదాడలో అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలిచేలా కార్యకర్తలను నాయకులను సిద్ధం చేస్తున్న. ఎమ్మెల్యేగా నేను, మంత్రిగా ఉత్తంకుమార్ రెడ్డి ఆశయం ఒక్కటే అక్రమంగా ఆస్తులు సంపాదించేందుకు రాజకీయాలలోకి రాలేదు. ఎవరూ గుర్తించని సమయంలో, ఎవరూ పట్టించుకోని తరుణంలో ఈ ప్రాంతం వారిమి కాకపోయినా హక్కున చేర్చుకుని, వారి గుండెల్లో స్థానం కల్పించి.. నాటినుండి నేటి వరకు వెన్నంటే నిలిచి విజయాలను అందిస్తూ రాష్ట్రంలోనే ఉన్నతమైన స్థానాలను మా దంపతులను ఇద్దరినీ నిలబెట్టిన కోదాడ, నియోజకవర్గాలను స్థిర స్థాయిలో అభివృద్ధి చేసి తీరతాం.

అధ్యయనం ద్వారానే పోరాటాలు ఉధృతం

- ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్.రావు



నవతెలంగాణ-సూర్యాపేట

అధ్యయనం, అవగాహన, ఆలోచన ద్వారానే పోరాటాలను ఉధృతం చేయగలమని స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్ రావు అన్నారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సంఘం జోనల్ స్థాయి నాయకత్వ శిక్షణాతరగతులలో ఆయన పాల్గొని సంఘం విశిష్టతపై క్లాసను బోధించి మాట్లాడారు. ఐక్యత- పోరాటం నినాదంతో ఆర్టీసీలోని కార్మిక సంఘాలను ఐక్యం చేసిన చరిత్ర యస్ డబ్ల్యు ఎఫ్ దేనని అన్నారు. 1979లో ఏర్పడి ఐక్యత పోరాటం నినాదంతో అనేక ఐక్య ఉద్యమాలను నిర్మించామన్నారు. కార్మికవర్గ దృక్పథంతో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి జాతీయ అంతర్జాతీయ విషయాలను బోధిస్తూ అమెరికా పెట్టుబడిదారి విధానాన్ని కొనసాగిస్తూ అనేక దేశాలపై దండయాత్రలు చేస్తుందన్నారు. తమతో పోటీ పడుతున్న చైనాపై దుష్ప్రచారం చేస్తూ తమకు ఎవరు పోటీ లేరనే సంకేతాన్ని ఇచ్చే విధంగా అమెరికా జులుం చేస్తుందన్నారు. మన దేశంలో దేశ సంపదలను బడ కార్పొరేట్లకు, పెట్టుబడు దారులకు ఊడిగం చేసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. మతోన్మాద ఛాయాలను దేశం మొత్తం రుద్ది తమ పబ్బాన్ని గడుపుకోవాలని బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థను నాశనం చేసే విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు ఎస్డబ్ల్యుఎఫ్ పని పద్ధతులపై క్లాసును బోధించారు. ఎస్డబ్ల్యుఎఫ్ కార్యకర్త ప్రతి అంశం పట్ల ఆలోచన ఏకాగ్రతతో పనిచేయాలని పేర్కొన్నారు. ఇది నిజాయితీలతో క్రమశిక్షణతో పని చేస్తారని అలాంటి అంశాలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు.దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ఆర్టీసీలో జరుగుతున్న పరిణామాలు, శ్రద్ధతో గమనిస్తూ రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ క్లాసులను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు ప్రారంభించగా.. ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ అధ్యక్షులు కె.నరసింహ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ క్లాసుల సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు గీత యూనియన్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ క్లాసుల్లో రాష్ట్ర కార్యదర్శులు బత్తుల సుధాకర్, కృష్ణ, రీజన్ నాయకులు లక్ష్మయ్య, శ్రీకంఠం, గుండు రమేష్, యాదప్ప, సోమయ్య, శ్రీనివాస్ రెడ్డి, రవి, శ్రీనివాస్, రాములు, కృష్ణయ్య, వెంకన్న, పర్శరాములు, బుచ్చయ్య పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థలం ఇవ్వడం అభినందనీయం

- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
- తల్లి జ్ఞాపకార్థంగా రూ.22 లక్షల విలువైన స్థలం విరాళంగా ఇచ్చిన లక్ష్మణ్‌రావు



నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థలం ఇవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రెడ్ల కుంట గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన గంగవరపు లక్ష్మణరావు తల్లి వెంకాయమ్మ పేరు మీద 22 లక్షల రూపాయల స్థలాన్ని అందించారు. దీంతో ఆ స్థలంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని ఆమె కోరారు. వెంకాయమ్మ పేరుతో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలి అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ప్రసాద్, వెలది రామచంద్రరావు, మల్లెల రామారావు, పొందూరి రామారావు , కొనుగుంట్ల రామారావు, రవి, సూరిబాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాలి

- పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



నవ తెలంగాణ-సూర్యాపేట

స్వచ్ఛంద సంస్థలు హెల్త్ క్యాంపులు నిర్వహించి పేద ప్రజలను ఆదుకోవాలని పీసీసీ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక బేబీ మూన్ స్కూల్లో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాదు యశోద ఆసుపత్రికి చెందిన 13 మంది వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ నందు బిపి, సుగర్, ఇసిజి, కార్డియాలజి, బోన్ స్కానింగ్ , స్త్రీలకు సంబంధించిన వ్యాధి పరీక్షలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. గతంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆయన సతీమణి వరూధిని దేవి జ్ఞాపకార్థం జిల్లాలో పెద్ద ఎత్తున కంటి పరిక్షలు నిర్వహించి, కంటి ఆపరేషన్ లను ఉచితంగా నిర్వహించారని అన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిటెక్ మూడో సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థి మందడి రోహితకు లాప్‌టాప్‌ను అందజేశారు. హెల్త్ క్యాంప్ కు సహాయంగా స్థానిక వ్యాపారి యామా ప్రభాకర్ రూ.15 వేల విలువైన మందులను ఉచితంగా అందివ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, కరీమ్ బేగ్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కోదాడ ఆర్యవైశ్య సంఘం నాయకులు వెంపటి వెంకటేశ్వరరావు, రెడ్డి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అధ్యక్షులు గోదాల రంగారెడ్డి, ఉపాధ్యక్షులు సునీల్ రెడ్డి, కోశాధికారి చిలుముల శ్రీనివాస రెడ్డి, సభ్యులు కట్కూరి చంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, సైదిరెడ్డి, వెన్న వెంకటరెడ్డి, దండ వెంకటరెడ్డి, మల్లారెడ్డి, అనిల్ రెడ్డి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే సామేలు సారథ్యంలో నియోజకవర్గం అభివృద్ధి'



నవతెలంగాణ-తిరుమలగిరి

ఎమ్మెల్యే మందుల సామేల్ సారథ్యంలోనే తుంగతుర్తి నియోజకవర్గం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని తుంగతుర్తి నియోజకవర్గ మీడియా కన్వీనర్ కందుకూరి లక్ష్మయ్య అన్నారు. ఆదివారం అయన మున్సిపల్ కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలో. ఎమ్మెల్యేగా మందుల సామేల్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలోనే తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఘనత ఎమ్మెల్యేగా సామెల్‌కే దక్కిందని అన్నారు. తిరుమలగిరి మండల ప్రజల చిరకాల వాంఛ ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని అన్నారు. అలాగే మండలంలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు తో తుంగతుర్తి ఇంటిగ్రేటెడ్ మార్కెట్, అడ్డగూడూరులో ఐటిఐ కళాశాల తో పాటు అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు మంజూరు చేయించిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన చెప్పారు. అభివృద్ధి గురించి చెప్పుకునే హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని ఆయన అన్నారు తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. అవినీతి అక్రమాలకు దాడులకు ఇసుక దందా పాల్పడినందునే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు. ఆయన నేతృత్వంలోనే రాబోయే స్థానిక ఎన్నికల్లో ఊరు ఊరా కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగించుకోవాలని అన్నారు.

'కాంగ్రెస్‌కు మున్నూరు కాపుల మద్దతు'

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపుల మద్దతు ఎప్పుడు కొనసాగుతుందని మున్నూరు కాపుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు శాసనాల సైదయ్య కామిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కొంతమంది స్వార్థంతో కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని వ్యక్తిగత ప్రయోజనాల కన్నా సంఘం ప్రయోజనాలే ముఖ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ మున్నూరు కాపులకు కీలక పదవులు ఇచ్చారన్నారు. రాబోయే సర్పంచి జెడ్పీటీసీ, ఎంపీటీసీ సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాసర్ల నాగేశ్వరరావు ఆవుల వెంకటయ్య కడియం శ్రీనివాస్ కాలువ లక్ష్మయ్య వెంకటేశ్వర్లు ఆవున సతీష్ గోపాయలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం 1వ వార్డులో సీసీరోడ్డు నిర్మాణ పనులు మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు మరియు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్ 1వ వార్డు కౌన్సిలర్ భాస్కర్ నాయక్ కాంగ్రెస్ బృందం పాల్గొని ప్రారంభించారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ నూతనకల్



మండల కేంద్రంలోని శ్రీమాతా జనరల్ హాస్పిటల్ లో ఆదివారం ఎస్ వి ఆర్ కిడ్నీ డయాగ్నిక్ సెంటర్ పాలిక్ ప్లానెట్ క్లినిక్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యను రోగులు విజయవంతం చేశారని శ్రీమాతా జనరల్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ నాగుల్ మీరా తెలిపారు ఈ ఉచిత వైద్య శిబిరం లో న్యూరోఫిజీషియన్ డాక్టర్ చౌటిపల్లి అభిషేక్, గ్యాస్ట్రో ఎంట్రోలోజిస్ట్ డాక్టర్ మట్ట రాకేష్ లు పాల్గొని సుమారు 100 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు తనవంతు సేవ చేస్తానని పేర్కొన్నారు . కార్యక్రమంలో ఎస్ వి ఆర్ హాస్పిటల్ సిబ్బంది, మాతా పాలీ క్లినిక్ సిబ్బంది రోగులు పాల్గొన్నారు.

దత్త జయంతి సందర్భంగా 4 వేల మందికి అన్నదానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని సాయిబాబా మందిరంలో దత్త జయంతి సందర్భంగా షిరిడి సాయి సమాజం ఆధ్వర్యంలో దత్తాత్రేయునికి మూలమూర్తులకు శాస్త్రోక్తా పంచామృతం అభిషేకం జరిగింది అనంతరం ఆలయ వద్ద భోజనం మందిరంలో 4,000 భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం హుండీ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు త్రిపురమళ్ళ అంజయ్య కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు సహాయ కార్యదర్శి ఆకుల రాము ఊరే వెంకయ్య కొత్త శ్రీనివాస్ ఏలూరి రాంబాబు కామిశెట్టి నందయ్య, సైదా రత్నం, రమేష్, రజిని, పద్మ రాణి ఊరే ఇందిరా పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు పెంచాలి

- తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేసుకుంటే, సుమారు 15 లక్షల మందికి రెన్యువల్ లేవని కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు అన్నారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ఆ సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వెల్ఫేర్ బోర్డులో కోకోల్లగా కోట్ల రూపాయలు ఉన్న కార్మికులకు ఖర్చు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని తెలిపారు. ప్రమాదంలో మరణించిన కార్మికునికి ప్రస్తుతం ఇస్తున్న ఆరు లక్షలను 10 లక్షల పెంచాలని దాన సంస్కారాలకు కాన్పులకు వివాహ కానుకలకు ఇచ్చే 30,000 లక్ష రూపాయలకు పెంచాలని సహాయ మరణానికి ఇచ్చే లక్షణం ఐదు లక్షల పెంచాలని కోరారు. 60 ఏండ్లు నిండిన ప్రతి కార్మికునికి రూ.5 వేల పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్కా సోమయ్య గౌడ్, ఉపాధ్యక్షులు పల్లపు తిరుమలేష్, సహాయ కార్యదర్శి లకావత్ బాలాజీ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు వల్లెపు శ్రీనివాస్, మాగి లింగయ్య, రావులపెంట వెంకయ్య, గంట వెంకన్న, ఒగ్గు సైదులు, బుచ్చిబాబు, వీరబాబు, గణేష్, నెహ్రూ, వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా, వెంకన్న, సైదులు, పరశురాములు, పార్వతి, మంజుల పాల్గొన్నారు.

'తుంగతుర్తి చరిత్ర మార్చిన నాయకుడు గాదరి'

నవతెలంగాణ-తిరుమలగిరి



అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గ చరిత్రను మార్చిన గొప్ప నాయకుడిగా తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ పేరొందాడని బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా యూత్ నాయకులు ప్రవీణ్ కందుకూరి అన్నారు. ఇతర పార్టీల నాయకులు నియోజకవర్గ ప్రజలను, సమస్యలను, అభివృద్ధిని గాలికి వదిలేసి ఆడంబరాల మీద దృష్టి పెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా విద్యార్థి నాయకుడిగా అవకాశం వచ్చి శాసనసభ్యులైన తరువాత అభివృద్ధియే పరమావధిగా ప్రజల మన్ననలు పొంది రెండు సార్లు గెలిచి ఊరువాడ తండా మారుమూల ప్రాంతాలకు కూడా అనునిత్యం వెళుతూ వారి బాగోగుల మీద దృష్టి పెడితు ఈ తొమ్మిది సంవత్సరాలలో సుమారు 5450 కోట్లు తీసుకొచ్చి నియోజకవర్గం అభివృద్ధి పరచి నా నాయకుడిగా గాదరి కిషోర్ కుమార్‌గారు మిగిలిపోయారని ఆయన గుర్తు చేశారు. ఆయన మొదటిసారి గెలిచినప్పుడే పల్లెనిద్ర అనే వినూత్న కార్యక్రమంతో రోజు ఒక గ్రామం తిరుగుతూ అక్కడే రాత్రి బస చేసి కార్యకర్తల ఇంట్లో నిద్రించి ఆ గ్రామ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేయడంలో ఆయన నూతన వరవడి సృష్టించాడన్నారు. ఒక రోల్ మోడల్ గా రాజకీయాల్లో అడుగు వేస్తూ యువతను ప్రజాప్రతినిధులుగా, పార్టీలో క్రియాశీల సభ్యులుగా, నాయకులుగా తయారు చేసినటువంటి ఆయన కృషి తుంగతుర్తి రాజకీయ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయంగా మిగిలిపోయిందని ఆయన తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేయూతనియడంలో ఆయనకు ఆయనే సాటిగా ఉంటూ తన సొంత డబ్బులు వెచ్చించి ప్రతి ఒక్కరికి సాయం చేస్తున్నటువంటి గొప్ప మనసున్న మానవత వాదిగా గాదరి కిషోర్ గారు మిగిలిపోయారన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని మూడవసారి ఓటమి అంగీకరించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పార్టీ కోసం పార్టీ కార్యకర్తల కోసం వెన్నంటే ఉండి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
3
యాదాద్రి భువనగిరి
సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com

ఎయిమ్స్ పాలకమండలి సభ్యులుగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

దేశవ్యాప్తంగా 12 ఎయిమ్స్‌కి పాలకమండలి సభ్యులుగా 24 మంది లోక్‌సభ ఎంపీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.తెలంగాణలోని బీబీనగర్ ఎయిమ్స్‌కి పాలకమండలి సభ్యులుగా మహబూబ్‌నగర్ ఎంపీ(బీజేపీ)పార్ల మెంట్ సభ్యురాలు డీకే.అరుణ,భువనగిరి ఎంపీ (కాంగ్రెస్) చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు లోక్‌సభ సచివాలయం శనివారం రాత్రి అధికారికంగా ఒక బులిటెన్ విడుదల చేసింది.

ముగిసిన బ్లాక్ స్థాయి యువజన క్రీడలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలకేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో యువజన క్రీడలు నిర్వహించగా ఆదివారం ముగిశాయి. క్రీడల్లో విజేతలైన క్రీడాకారులకు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పల్లె శ్రీనివాస్‌గౌడ్, ఫ్రెండ్స్ అధ్యక్షులు పూల నాగయ్య బహుమతులు ప్రదానం చేశారు. క్రీడల్లో కబాడీ , మొదటి బహుమతి ఫ్రెండ్స్ క్లబ్ కొల్లూరు, ద్వితీయ బహుమతి. మంతపురి, వాలీ బాల్, మొదటి బహుమతి కేసర్ యూత్ వంగపల్లి, ద్వితీయ బహుమతి ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు 100 మీటర్స్‌లో కర్నాకర్, రాము,లాంగ్‌జంప్‌లో కర్ణాకర్, భూమేష్,షార్ట్ పుట్‌లో పూల చంద్రకుమార్, వినయ్ డిస్కో త్రోలో సాయికుమార్ వినయ్ బహుమతులు అందుకున్నారు.విజేతలకు ఎన్‌వైకే సౌజన్యంతో బహుమతులు ప్రదానం చేశారు.

కమ్యూనిస్టులు లేకుంటే ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు తప్పదు

నవతెలంగాణ-రామన్నపేట



గణతంత్ర, ప్రజాస్వామ్య దేశంలో కమ్యూనిస్టులే కీలక మని, కమ్యూనిస్టులు లేకుంటే ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు వాటిల్లక తప్పదని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ హెచ్చరించారు.ఆదివారం మండలకేంద్రంలో ఆ పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ పాలనలో ప్రజల మధ్య వైశ్యామ్యాలు పెరిగాయని, ఆర్థికఅంతరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, ఏనుతల రమేష్, ఊట్కూరి కృష్ణ, కళ్యాణ్, యాదగిరి, సిహెచ్ మల్లేశం, కళ్యాణ్,మత్స్యగిరి, పట్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు అసెంబ్లీ ముట్టడి

నవతెలంగాణ- మోటకొండూరు

ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 16 న చలో అసెంబ్లీ ముట్టడి నిర్వహించనున్నట్టు, ముట్టడిని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి బెజాడికుమార్ పిలుపునిచ్చారు.స్థానిక ఆలేరు ,మోటకొండూరు ముఖ్యకార్యకర్తలో సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షులు సాధులశ్రీకాంత్,జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయినబాలకృష్ణ ,కోశాధికారి షకిలంవెంకటేష్, నాయకులు ఆకుల కృష్ణ, ఆర్.ఉదయ్, అరుణ్,నరేష్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి

- ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో భువనగిరి నియోజకవర్గ సమితి సమావేశం గోడల నాగభూషణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కొరకు, ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు, తాడిత పీడత జనావళి కొరకు వేలాది మంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. 100 వసంతాల ఉత్సవాల ప్రారంభం సందర్భంగా నల్లగొండ పట్టణంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వేషాలఅశోక్,బోడసుదర్శన్, మండల కార్యదర్శులు మరిపెల్లి రాములు, పోలేపాక యాదయ్య, గోడల నాగభూషణ్ పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి పడిపూజ

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఆదివారం కణ్యస్వామీ పొలాసు సాయికిరణ్ స్వప్న స్వామీ,ఇంట్లో మోత్కూరి ప్రదీప్ శర్మగురుస్వామి ఆధ్వర్యంలోపడిపూజ నిర్వహించారు.అయ్యప్ప స్వామికి పాలు,పెరుగు,నెయ్యి, తేనె, చెక్కర, పండ్ల రసాలు, విభూతి, గంధం, పసుపు, కుంకుమలతో అభిషేకాలు నిర్వహించారు. పడి18 మెట్ల పై కర్పూరం వెలిగించారు. ఈ కార్యక్రమంలో గనగాని యాదగిరి,బండ నర్సిరెడ్డి, దాసరి మధు, అశోక్, రచ్చ సంజీవరెడ్డి, గనగాని రాజేష్, మర్రి పరమేష్, చల్ల రామచంద్రు, నాగరాజు, శేఖర్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: బొమ్మలరామరం మండల కేంద్రంలో మర్యాల గ్రామ అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి తోట వెంకటేష్, మొకు మధుసూదన్ రెడ్డి,రాగుల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మర్యాల గ్రామానికి చెందిన గుడె శ్రీ చరణ్ కన్నె స్వామి నిర్వహించిన పడిపూజకు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృ తాలతో అభిషేకం నిర్వహించారు. స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు.18 పడిమెట్లకు పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భువనగిరి: భువనగిరి సావర్కరార్ చౌరస్తాలో అయ్యప్ప స్వామి పడిపూజ అతి వైభవంగా నిర్వహించారు.దీనికి వేల సంఖ్యలో అయ్యప్ప స్వాములు, మహిళలు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భువనగిరి గురుస్వామి విశ్వరూప గురుస్వామి,భువనగిరి గురుస్వాములు సావర్కర్ సేవాసమితి అధ్వర్యంలో ఘనంగా జరిగినది.వ్యక్తిత్వ వికాసనిపుణులు శ్రీ అప్పాలప్రసాద్ ప్రసంగం అందర్ని ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పూల శ్రీనివాస్, బచ్చు నరేందర్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజాఫ్రంట్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



తెలంగాణ ప్రజాఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభల అనంతరం రెండోవ రోజు ప్రతినిధుల సభలో రాష్ట్ర కన్వీనర్ ఆర్ .నాగభూషణం అధ్యక్షతన నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కాశపాక మహేష్, ఉపాధ్యక్షులుగా కావాలి యాద య్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాసాల నర్సింహా, కార్యదర్శిగా రాసాల బాలస్వామి, సమన్వయ కర్తగా బట్టు రామచంద్రయ్య ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాశపాక మహేష్, రాసాల నర్సింహా మాట్లాడారు.ప్రజలు మాపై పెట్టిన ఈ బాధ్యతను సంపూర్ణంగా భుజాన వేసుకుని పని చేస్తామన్నారు.ఈ సభలో తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య, టీపీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు రాపోలు పవన్ కుమార్, గుండెబోయిన బాలకృష్ణ, చిక్కులకరుణాకర్, ఏనుగు మల్లారెడ్డి,గోపె మహేష్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన తేలకలపల్లి రాజుకు, రూ.60,000, సుధగాని లక్ష్మయ్యకు రూ.60,000 చెక్కులు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరు కాగా ఆదివారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కురేళ్ల కుమార్ స్వామి,కాంగ్రెస్ పట్టణ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అన్నెపుపద్మ, మార్కెట్ డైరెక్టర్ ఎండీ. సమీర్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను,గడ్డం లక్ష్మయ్య,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుమెంట నగేష్,కుకునూరి విష్ణువర్ధన్ రెడ్డి,గుండు శ్రీను,జిట్టా నరేష్, సేవదల్ అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుంకిషాల అనిల్,కందుకూరి మురళి షోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలోజు శేఖర్‌చారి,కొనతం ఇద్దయ్య, బీసు రాహుల్, ఎస్‌కె.అనీఫ్, అన్నెపునర్సింహ, బుశిపాక నరేష్, అన్నందాసు లింగయ్య తేలకలపల్లి ఎల్లేశ్, తెలకలపల్లి నర్సింహ,ఉర యాదయ్య పాల్గొన్నారు.

పోరాటాలే కమ్యూనిస్టుల ఎజెండా

- భవిష్యత్తు ఉద్యమాలకు పునరంకితమవ్వాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



పోరాటాలే ఎజెండాగా కమ్యూనిస్టు పార్టీలు పనిచేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆపార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా తృతీయ మహాసభల్లో ఆయన మాట్లాడారు.మహాసభలు భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పనన్నారు.ప్రణాళికాబద్ధంగా ప్రజల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అన్నారు.ఆపార్టీ నాయకులకు ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా త్యాగాల చరిత్ర ఉందన్నారు.కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు ముఖ్యం కావని...పోరాటాలే ముఖ్యమన్నారు. మిగతా పార్టీలకు ప్రజలను దోచుకోవడమే ముఖ్యమన్నారు.కేంద్రంలోని బీజేపీ రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా పాలన కొనసాగిస్తుందన్నారు. బీజేపీ పాలనలో మహిళలు,పేదలు,రైతులు,చిరు వ్యాపారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.సనాతన ధర్మం పేరుతో పచ్చి అబద్ధాలు ప్రజల వద్దకు తీసుకెళ్తుందన్నారు.ఆరు గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు.లోగోలు, విగ్రహాలు,ఫొటోలు మారుస్తూ కాలయాపన చేస్తుందన్నారు.ఉచితబస్సు సౌకర్య పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం బస్సులసంఖ్య, సౌకర్యాలు కల్పించకపోవడంతో మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా రైతులకు భరోసా అందడం లేదన్నారు.పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదన్నారు.మహిళలకు రూ.2500,కౌల, పేద రైతులకు రూ.1200 వంటివి అటకెక్కాయన్నారు.మూసీసుందరీకరణ పేరుతో ప్రభుత్వం ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు.మూసీ ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు.పరిశ్రమల వ్యర్థాలు మూసీలో కలవకుండా యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు.పోరాటాలు ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.పాలకవర్గాలు అనుసరించే విధానాలపై కమ్యూనిస్టులు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటారన్నారు.మహాసభలు భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పనకు ఉపయోగపడేలా ఉంటాయన్నారు.అన్ని వర్గాల ప్రజలు సీపీఐ(ఎం) నిర్వహించే ప్రజాపోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటిరంగారెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ,పగిలి ఆశయ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరాజు,మంగ నర్సింహ,కల్లూరి మల్లేశం,దోనూరు నర్సిరెడ్డి,దాసరి పాండు,మేక అశోక్‌రెడ్డి,డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి,ఎండి పాషా, గంగాదేవిసైదులు,బండారునర్సింహ, అవ్వారి రామేశ్వరి,మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగాని లక్ష్మణ్,మున్సిపల్ కౌన్సిలర్ దండా హిమబిందు, అరుణ్, ప్రజానాట్యం మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పాలకుల దుర్మార్గాలను ఎండగట్టాలి

- ప్రధాని మోడీకి బుద్ధి ఉందా?
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటబాంబులు పేలుస్తాం
- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



పాలకుల దుర్మార్గాలను ఎండగట్టడం ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.పాలకులు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చే హామీలు గెలిచాక అనుసరిస్తున్న విధానాలు పొంతన లేకుండా ఉన్నాయన్నారు.బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఒకరికొకరు తిట్టుకోవడంతో సమయాన్ని వృథా చేస్తున్నారన్నారు. త్వరలో బాంబులు పేలుస్తామంటూ హెచ్చరించడం తుస్సు మనిపియ్యడం పరిపాటిగా మారిందన్నారు.కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటేనే పాలకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేస్తారన్నారు.ప్రజల భవిష్యత్తు చట్టసభల్లోనే ఉందన్నారు.60 శాతం కేంద్ర ప్రభుత్వం,40 శాతం రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో ప్రజల బాగోగులు ఉన్నాయన్నారు.ప్రజల బాగోగులు పట్టించుకోవాల్సిన పాలకులు దేశసంపదను ఆదానీ,అంబానీలకు దోచిపెడుతున్నారన్నారు.140 కోట్ల దేశ ప్రజల దగ్గర వసూలు చేసినస పన్నుల డబ్బులను ప్రజలు అవసరాలకు వినియోగించకుండా కార్పోరేటర్లకు కట్టబెడుతున్నారన్నారు.కమ్యూనిస్టు దేశాల్లోనే ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారు.ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీ లేని దేశం లేదన్నారు.ఇటీవల కమ్యూనిస్టు పార్టీపై ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు.శ్రీలంక బంగ్లాదేశ్ నేపాల్ వంటి దేశాల్లో ప్రజలు ఆ పార్టీలను గెలిపిస్తున్నారన్నారు.మోడీ పాలనలో నిత్యవసర ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశ ప్రధాని మోడీకి బుద్దుందా అని ప్రశ్నించారు. దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా జమిలి ఎన్నికలు అంటూ తిరగడం సరికాదన్నారు.రానున్న కాలంలో సీపీఐ(ఎం) నిజమైన పోరాట బాంబు పేలుస్తున్నందుకు సిద్ధంగా ఉందన్నారు. సీపీఐ(ఎం) నిర్వహించే ప్రజా పోరాటాలను అన్ని వర్గాల ప్రజలు బలపరిచి ఆదరించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ,పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరాజు,మంగ నర్సింహులు, కల్లూరి మల్లేశం,దోనూరు నర్సిరెడ్డి,దాసరి పాండు,మేక అశోక్‌రెడ్డి,డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి,ఎండి పాషా, గంగాదేవి సైదులు, బండారునర్సింహ, అవ్వారి రామేశ్వరి,మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగాని లక్ష్మణ్,మున్సిపల్ కౌన్సిలర్ దండా హిమబిందు అరుణ్, ప్రజానాట్యం మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సైడ్ లైన్స్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సీపీఐ(ఎం) ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.

-సభా ప్రారంభానికి ముందు మధ్యాహ్నం రెండున్నర గంటలకు చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులోని హెచ్ఎండీఏ వెంచర్ నుండి ప్రారంభమైంది.

- మధ్యాహ్నం రెండున్నర గంటలకు ప్రారంభమైన ర్యాలీ గంటపాటు సాగిన మూడున్నర గంటలకు సభా ప్రాంగణానికి చేరుకుంది.

-ర్యాలీకి ముందువరుసలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జహంగీర్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు ఆకర్షణగా నిలిచారు.

- -సీపీఐ(ఎం) నాయకులు కందాల రంగారెడ్డి, రోడ్డ అంజయ్యల జ్ఞాపకార్థం పంతంగి గ్రామ కార్యకర్తలు తీసుకొచ్చిన అరుణజ్యోతిని కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సమక్షంలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులుకు అందజేశారు.

-అనాజీపురం గ్రామం నుంచి ఝాన్సీ లక్ష్మీబాయి,భగత్‌సింగ్ వేషధారణలో వచ్చిన చిన్నారులను రాఘవులు అభినందించారు.

- చౌటుప్పల్‌లో రీజినల్‌రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న బాధితులు రాఘవులుకు వినతిపత్రం అందజేశారు.

-చౌటుప్పల్ మండల కమిటీ రూపొందించిన అమరవీరులస్థూపాన్ని వేదికపై రాఘవులు ఆవిష్కరించారు.

- స్థానిక అవాజ్ కమిటీ సభ్యులు రాఘవులు,చెరుపల్లి,జూలకంటిలను గజ మాలతో సన్మానించారు.

సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్‌లో తనిఖీ

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంహనుమాన్‌వాడలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్‌ను కలెక్టర్ హనుమంతరావు ఆదివారం ఆకస్మికంగాతనిఖీ చేశారు. స్థానిక హాస్టల్‌వార్డెన్ లేపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతితో వెళ్లాలన్నారు. వంటగదిలో గల బియ్యం, పప్పులను, పాలు,పెరుగు,కూరగాయలు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని, వండుతున్న వంటలు,ఉడకపెట్టిన గుడ్లను పరిశీలించారు.రోజు ఇదే విధంగా ఉండాలని సంబంధిత అధికారులకు తెలిపారు.మెనూ ప్రకారం వండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేకదృష్టి సారిం చాలన్నారు.అనంతరం విద్యార్థులు చదువుతున్న క్లాస్ రూమ్‌కు వెళ్లి చదువుతున్న తీరును పరిశీలించారు.8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం సబ్జెక్టుపై ప్రాబ్లమ్స్‌ను బ్లాక్ బోర్డుపై వివరించారు.అనంతరం రెసిడెన్షియల్ స్కూల్‌లో ఇంకా పూర్తి కాకుండా ఉన్న డార్మటరీ హాల్‌ను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత అధికారులు నిధుల్లేక పనులు ఆగిపోయాయని కలెక్టర్‌కు వివరించగా వెంటనే తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సెక్రెటరీ అలుగువర్షిణితో మాట్లాడి పరిస్థితులను వివరించారు.త్వరగా నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ వెల్ఫేర్ అధికారి ధనంజనేయులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలకు చెందిన 1999-2000 ఎస్ఎస్సి బ్యాచ్ 25 సంవత్సరాల సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఆదివారం.నిర్వహించారు.తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను మాతాజీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.పాఠశాల చైర్మన్ శ్రీ సింగనబోయిన సత్యనారాయణ గారు అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలో హెచ్ఎం నామని భాస్కర్, ఉపాధ్యాయులు- పట్నం కృష్ణ కుమార్ సార్, ఎస్.లక్ష్మీనారాయణ, డి.నర్సింహాచారి, ఎన్.బస్వారెడ్డి, ఎం.వెంకటేశం, మహేష్,ఐలయ్య, వెంకటమ్మ, లత, లలిత, అనిత, కమల తదితర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.విద్యార్థులు తమ చిన్ననాటి అనుభవాలు జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాభ్యసన అనుభవాలను పంచుకున్నారు. ప్రస్తుత వారి విద్య వైవాహిక జీవన ఉద్యోగ విషయాలను ఒకరికి ఒకరు చెప్పుకొని ఉల్లాసంగా ఉత్సవాలు సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు చెరుకు వెంకటేష్. గుండురాజశేఖర్, భారత హరిప్రసాద్, చెరుకు శ్రీధర్, బి.జీవన్, మధుసూదన్‌రెడ్డి, కొమిరెల్లి ప్రదీప్‌రెడ్డి, భూపాల్, బోదాసు శేఖర్, కట్కం శ్యాం, తిండశివ, వి.రజిని, కె.లావణ్య, బింగి కవిత, అమూల్య పాల్గొన్నారు.

బొందుగులలో బీజేపీ సమావేశం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని బొందుగుల గ్రామంలో బీజేపీ సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశంలో బొందుగుల గ్రామంలోని 90, 91, 92, బూతులకు నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. 90వ, బూత్ అధ్యక్షులుగా చాపురం శ్రీశైలం, 91వ, బూత్ అధ్యక్షులుగా పొన్న మైన నాగరాజు, 92వ, భూత్ అధ్యక్షులుగా కోనేటి శ్రీరామ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల శాఖ అధ్యక్షులు దాచేపల్లి రాజు పాల్గొని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోండు భగవాన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాజం నగేష్, పుట్ట వీరయ్య ముత్యం రాజు, బాల్ద శ్రీకాంత్, కోనేటి శ్రవణ్, అమరాజ్ శ్రీనివాస్, అమరాజు నరసింహులు, రాజమైన కుమార్, వట్టెం శ్రీకాంత్, కాలూరు వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెంటిల్ బాయ్స్ భువనగిరి నందు ఈ నెల 16 నుంచి మండల, పురపాలికల స్థాయిల్లో జరిగిన పోటీలలో గెలుపొందిన వారు ఈ పోటీల్లో పాల్గొంటారని ,ఇందుకు సంబంధించి భువనగిరి టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్, స్కూల్ లో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం కలెక్టర్ హను మంతరావు పరిశీలించారు.కబడ్డీ (ఉమెన్) వాలీబాల్ (బాలుర, బాస్కె ట్బాల్(మెన్), హ్యాండ్బాల్(బాలికలు). 17న కబడ్డీ(మెన్) వాలీబాల్(బాలికలు), బాస్కెట్‌బాల్(ఉమెన్), హ్యాండ్ బాల్ (బాలురు), బేస్బాల్, 18న ఫుట్ బాల్(మెన్, ఉమెన్) రెజ్లింగ్, సైక్లింగ్, మండలస్థాయి వాలీబాల్ ఆర్చరీ, లాన్టెన్నీస్, చెస్, యోగా, నెట్ బాల్, 19న ఖోఖో(మెన్, ఉమెన్), అట్యా పాట్యా రోయింగ్, షుటింగ్, స్క్వాష్, కనోయింగ్ అండ్ కాయాకింగ్, బిలియర్డ్స్ అండ్ స్నూకర్స్, 20న పారాగేమ్స్- అథ్లె టిక్స్, స్టాండింగ్ వాలీబాల్, క్రికెట్, వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ సైక్లింగ్, 21న ఫైనల్ పోటీలు, క్రీడా ప్రాంగణాన్ని ప్రత్యేకంగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి ధనంజనేయులు, ఖోఖో అసోసియేషన్ కృష్ణమూర్తి, పీడీ రమేశ్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బొమ్మలరామారం



వీరశైవ లింగయత్ నూతన కమిటీ ఎన్నిక మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఏనగండ్ల ప్రభులింగం, అధ్యక్షులుగా ఏనగండ్ల వీరేశం, ఉపాధ్యక్షులుగా నుట వీరేశం, లకకుల రవీందర్, కోశాధికారి ఏనగండ్ల విజయ్,ప్రధాన కార్యదర్శి గాసదానందం, సహాయ కార్యదర్శిగా ఆకుల సమప్ప సోషల్ మీడియా ఏనగండ్ల నేను శ్రీకాంత్,ఏనగండ్ల మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి స్టేట్ ప్రధాన కార్యదర్శి సంకటాల సోమశ్వర్,జిల్లా ప్రధాన కార్యదర్శి,జిల్లా కోశాధికారి వీరకుమార్ ఎన్నుకున్న వారిని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. కులవృత్తులను ప్రోత్సహించుకోవాలని ప్రతి గ్రామంలో కమిటీలతో ఎన్నుకోవాలని తెలియజేశారు.

చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-రాజపేట



చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 115వ, ఉచిత వైద్య, న్యాయ సలహా శిబిరం రాజాపేట మండలం కురారం గ్రామంలో ఆదివారం నిర్వహించారు. భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ నిర్వహించే పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా కుర్రారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జాతీయ వైద్యరత్న అవార్డు గ్రహీత శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ సిహెచ్ రాజ్‌కుమార్, జనరల్ ఫిజీషియన్, డయాబెటిస్ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సిహెచ్ అక్షేష బీడీఎస్ ఆధ్వర్యంలో రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు.వారికి అవసరమైన ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండవుల లక్ష్మణ్, బి.చంద్రయ్య, బూర్గు రమేష్, కే.అంజిరెడ్డి, బి.శ్రీనివాస్,బి.రవీందర్‌రెడ్డి, బి.భాస్కర్, ఐలయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

18వ నారికేయుల అయ్యప్ప పడిపూజ మహోత్సవం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం చోల్లేరు ఆదివారం, కళ్లెం వెంకటేష్ గురుస్వామి ఆధ్వర్యంలో డప్పు మల్లేష్ 18వ నారికేయుల అయ్యప్ప పడిపూజ మహోత్సవం ప్రదీప్ తాంత్రిక్ కరములచే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు తోటకూరి వెంకటేష్, తోటకూరి శివరాజు, ఏలూరునవీన్, చిన్నంశ్రీనివాస్, క్రాంతికుమార్, సీసా శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

నవతెలంగాణ-నకిరేకల్

వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతిని ఆదివారం నకిరేకల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ గుండా నరేందర్ కరుణ, ప్రధాన కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి, క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఉప్పలసంతోష్‌కుమార్, సభ్యులు చందా కృష్ణయ్య, దేవరశెట్టి పురుషోత్తం, వాడకట్టు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com









సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభల దృశ్యమాలిక















యాదాద్రిభువనగిరి జిల్లా అన్ని రంగాల్లోనూ వెనకబాటు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

యాదాద్రి జిల్లా ఏర్పడి 10 ఏండ్లు దాటినా ఇప్పటివరకు వెనుకబడి ఉన్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు.చౌటుప్పల్ పట్టణంలో జరిగిన ఆ పార్టీ జిల్లా మూడో మహాసభల సందర్భంగా జరిగిన జనజాతర బహిరంగలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లు, కాంగ్రెస్ గెలిచి ఏడాది కాలం గడిచినా ఈ ప్రాంతం ఇంకా వెనుకబడి ఉన్నదని తెలిపారు. సంస్థాన్‌నారాయణపురం, మునుగోడు మండలాలు హైదరాబాద్‌కు అతి దగ్గరలో ఉన్న ఇంకా వెనుకబడి ఉన్నాయన్నారు.బస్వాపురం రిజర్వాయర్ 90 శాతం పూర్తయితే లక్ష ఎకరాలకు సాగునీరు అందించవచ్చున్నారు.మూసీ నది ప్రక్షాళన చేయాలని జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరుబాట యాత్రను నిర్వహించామని



చెప్పారు.మూసీ ప్రక్షాళన పేరుతో సుందరీకరణ వైపు అడుగులు పడుతున్నాయని చెప్పారు.మూసీ ద్వారా 70 గ్రామాలు ఆరు మండలాల ప్రజలు ఇబ్బంది పడే ప్రమాదం ఏర్పడిందని చెప్పారు. పిలాయిపల్లి నెమలి కాలువ ఈ విధంగా ఆరు చోట్ల ఎస్‌టీపీ ప్లాంట్ పెడితే మూసీ సుందరికరణ జరుగుతుందన్నారు. రూ.220 కోట్లతో మూసీని ప్రక్షాళన చేసి గోదావరి జలాల ద్వారా మూసీలోకి సాగునీరు తీసుకురావొచ్చన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో డివిజన్ ప్రాంతమైన చౌటుప్పల్‌లో ఇప్పటివరకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ,ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లేదని చెప్పారు.కాలేజీలు కావాలని ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ 21 మంది నాయకుల పైన కేసులు బనాయించి జైలుకు పంపిన ఉన్మాదం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ఉందని తెలిపారు. భువనగిరి బొమ్మలరామారం చౌటుప్పల్ ,భూదాన్‌పోచంపల్లి, బీబీనగర్ మండలాల్లో అనేక పరిశ్రమలు ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వరన్నారు.ఇక్కడి నీళ్లు ఇక్కడ భూములను తీసుకొని కంపెనీల యాజమాన్యాలు ఏ పార్టీ అయితే ప్రభుత్వంలో ఉంటుందో ఆ పార్టీకి కొమ్ముగాస్తూ,రైతులకు,నిరుద్యోలకు ఉద్యోగ అవకాశాలు మొట్టికాయలు పెడుతున్నాయన్నారు.రాబోయే రోజులలో సీపీఐ(ఎం)ని మరింత బలోపేతం చేసి బూర్జువా పార్టీలకు ప్రత్యాయంగా ఎదుగుతామని చెప్పారు.

కదం తొక్కిన ఎర్రదళం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఎర్రదళం కదం తొక్కింది. మహాసభలకు ఎంపికైన జిల్లాలోని 17 మండలాలకు చెందిన 350 మంది ప్రతినిధులతో పాటు, 500 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు ప్రదర్శనలో కవాత్ నిర్వహించారు. చౌటుప్పల్, నారాయణపురం, రామన్నపేట, పోచంపల్లి, వలిగొండ, భువనగిరి, యాదాద్రి జిల్లాలోని తదితర మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి ముందు వరుసలో గుర్రపు బండి అలంకారంగా నిలిచింది. ప్రజానాట్య మండలి కళాకారులు ఆటపాటలతో సభా వేదికను ఉర్రూతలూగించారు. పది రోజుల నుండి చౌటుప్పల్ లో కళాకారులు వివిధ ప్రదర్శనలు ఆటపాటలతో పట్టణ ప్రజల మనస్సులను గెలుచుకున్నారు. జిల్లా మహాసభలతో చౌటుప్పల్ ఎరుపెక్కింది. చౌటుప్పల్‌లో ఒక పండుగ వాతావరణం నెలకొంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com

పాత సిబ్బందినే కొనసాగించాలి



నవతెలంగాణ-మునగాల

ఎత్తిపోతల పథకాల్లో పాత సిబ్బందినే కొనసాగించాలని బీఆర్ఎస్ మునగాల గ్రామశాఖ అధ్యక్షులు వుడుం కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రయివేట్ ఏజెన్సీ ద్వారా నూతనంగా సిబ్బంది ఎంపిక నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఎత్తిపోతల పథకాల్లో ఉద్యోగాలను ఏజెన్సీ నిర్వాహకులు లక్షల్లో అమ్ముకుంటున్నారని ఆ రోపించారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై ఎత్తిపోతల పథకాలలో ఎన్నో ఏళ్ల నుండి చాలీచాలని వేతనంతో సిబ్బంది వెట్టి చాకిరి చేస్తున్నారని గుర్తు చేశారు. గత 25 సంవత్సరాల నుండి పని చేస్తున్న ఆపరేటర్లు లస్కర్లు వాచ్ మెన్ లను యథావిధిగా కొనసా గిస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని కోరారు.ప్రైవేటు ఏజెన్సీ ద్వారా నూతనంగా ఉద్యోగాలను భర్తీ చేసే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.స్థానిక ఎమ్మెల్యే పద్మావ తి మరియు భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పందించి ఎత్తిపోతల పథకంలో పాత సిబ్బందిని కొన సాగిస్తూ నిర్ణయం తీసుకోవాలన్నారు.

ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ అధ్యక్షునిగా నాగయ్య

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ సమా వేశం ఆదివారం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. పట్టణ కమిటీ అధ్యక్షుడుగా చింతిర్యాల నాగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా మంద నాగరాజును కార్యదర్శిగా రవీందర్ గౌరవ సలహాదారులుగా గళ్ళ వెంకటేశ్వర్లు కస్తాల శ్రావణ్ మీసాల శరత్ మీసాల కిరణ్ మంద వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలచంద్ర నందిగామ వినోద్ మండల అధ్యక్షుడు మెరిగ మట్టయ్య అవిరేని మహేష్ ఎం లక్ష్మయ్య చిలక వెంకటేశ్వర్లు కస్తాల కర్ణన్ పాల్గొన్నారు.



గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గ్రూప్-2 పరీక్షలు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న పరీక్షాకేంద్రాలను కలెక్టర్ హనుమంతరావు ఆదివారం తనిఖీ చేశారు. భువనగిరి పట్టణం, మండలపరిధిలోని ట్రైమ్స్, యూనిటీ, వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సీసీ కెమెరాలను, అభ్యర్థుల హాజరు శాతం, బయోమెట్రిక్‌ను నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా ?లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలన్నారు.ఆదివారం ఉదయం సెషన్‌లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 6078 మంది అభ్యర్థులకు గాను, 2971మంది హాజరు కాగా, 3107 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం సెషన్‌లో మొత్తం 6078 అభ్యర్థులకు గాను 2961 హాజరు కాగా, 3117 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.చొప్పున మొత్తం నాలుగుసెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.



ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్గొండ జిల్లాలో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఆదివారం నల్గొండ, మిర్యాలగూడ పట్టణాలలో ఏర్పాటుచేసిన (87) కేంద్రాలలో గ్రూప్-2 పరీక్షలు జరిగాయి.పరీక్షలు ప్రారంభమైన తర్వాత కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లోని మహిళ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆ పరీక్షాకేంద్రానికి కేటాయించిన అభ్యర్థులు, హాజరైన,గైర్హాజరైన అభ్యర్థుల వివరాలను చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.అంతేకాక అక్కడ పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు సైతం ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాకతీయ డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షాకేంద్రాన్ని సైతం తనిఖీ చేసి అక్కడ వివరాలను చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ -2 పరీక్షల సందర్భంగా జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్షల సందర్భంగా పోలీసు, రెవెన్యూ, తదితర శాఖల అధికారులకు కేటాయించిన విధులను తూ.చా తప్పకుండా పాటించాలని ఆదేశాలు జారీ చేశారు .మొదటిరోజు నిర్వహించిన గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.



మల్లికార్జున కాటన్ మిల్లులో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ సమీపంలోని శ్రీ మల్లికార్జున కాటన్ మిల్లులో శనివారం పట్టపగలు షార్ట్ సర్క్యూట్‌తో విద్యుత్ ప్రమాదం జరిగి పత్తి బేళ్లు కాలిపోవడం దురదృష్టకరమని ప్రభుత్వవిప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం శ్రీ మల్లికార్జున కాటన్ మిల్‌లో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదాన్ని, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మెన్ బండ్రు శోభారాణితో కలిసి పరిశీలించారు. స్థానికులు ,మిల్లు యజమాని ఇల్లెందుల మల్లేశంను షార్ట్ సర్క్యూట్ విద్యుత్ ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. దాదాపు రూ.2 కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు మల్లేశం వారి దృష్టికి తీసుకొచ్చారు.ప్రమాదం గురించి అగ్నిమాపద మాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఆలేరు, యాదగిరిగుట్ట అగ్నిమాపక సర్వీసులు వచ్చి మంటలు ఆర్పి, ప్రమాద పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చాయని పెద్దముప్పు తప్పిందన్నారు. దాదాపు రూ.2 కోట్ల విలువైన పత్తి కాలిబూడిదైందని, ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం చెల్లించాలని మల్లేశం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనజాతర బహిరంగసభకు బయల్దేరిన సీపీఐ(ఎం) శ్రేణులు

నవతెలంగాణ-మోటకొండూరు

చౌటుప్పల్‌లో మూడురోజుల పాటు జరగనున్న సీపీఐ(ఎం) జన జాతర బహిరంగ మహాసభకు ఆ పార్టీ నాయకులు, మండలకమిటీ సభ్యులు ఆదివారం బయల్దేరి వెళ్లారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నుండి వివిధ ప్రజా సంఘాలు ప్రజలు చిన్నా పెద్దలందరూ స్వచ్ఛందంగా పెద్దఎత్తున తరలివచ్చారు.ఆ పార్టీ జిల్లా కమిటీసభ్యులు బొలగాని జయరాములు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి ఆంజనేయులు,కాలియ గోపాల, వడ్డేబోయిన మహేందర్, కొల్లూరి రమేష్, కొల్లూరి శ్రీహరి,చెరుకు అనిల్, మొగిలిపాకనరసింహ, బైరపాక సర్వయ్య, ఆడేపుఇస్తారి, వంగపల్లి సాయిలు, భద్రమ్మ జంగమ్మ, మల్లమ్మ, ఉమా, మణెమ్మ, హరికుమార్,ఐలయ్య, మల్లేష్,ఉప్పలయ్య,భాస్కర్, తిరుమల్, శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో...



భువనగిరికలెక్టరేట్ : జిల్లాలోని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) మూడవ మహాసభలు నిర్వహిస్తుండగా, ఆ సభలకు భువనగిరి మండలం నుంచి ఆపార్టీ నాయకులు బయల్దేరి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాలనర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల, గ్రామ శాఖ నాయకులు, కార్యదర్శులు ఏదునూరి మల్లేష్, కొండఅశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, మోటే ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కల్లెం లక్ష్మీనరసయ్య, ఏదునూరి వెంకటేష్, కుకుట్ల కృష్ణ, బోడ ఆంజనేయులు, మచ్చ భాస్కర్, కడారికృష్ణ, పాండాలఆంజనేయులు, దయ్యాలమల్లేష్, అనాజిపురం మాజీ ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత, మాజీ ఎంపీటీసీ దయ్యాల లక్ష్మి ఉన్నారు.

ఆలేరుటౌన్: చౌటుప్పల్ లో మూడు రోజులపాటు జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు ఆలేరు పట్టణం ,మండలంలోని పలు గ్రామాల నుండి పట్టణ ,మండల కమిటీల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎర్ర జెండాలు చేత భూని వాహనాలలో తరలి వెళ్లారు. ఆలేరు పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్,మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ లు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల కెరటం పోరాటాల సారధి సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభల సందర్భంగా, చౌటుప్పల్ పట్టణంలో కార్మికుల, కర్షకుల, పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. 16,17న ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని కోరారు. చౌటుప్పల్ లో జరిగిన సీపీఐ(ఎం) కవాతులో ఆలేరు మండలం,పట్టణం నుండి బండ శ్రీనివాస్, బొప్పిడి యాదగిరి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మోరిగాడి రమేష్ ,సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌలు, నల్ల మాస తులసయ్య,వడ్డేమాన్ బాలరాజు,కాసుల నరేష్,భువనగిరి గణేష్, ఘనగాని మల్లేష్ ,సంగీ రాజు, వడ్డేమాన్ బాలరాజు ,మిట్ట శంకరయ్య, పిక్క గణేష్, బండ శ్రీనివాస్, వడ్డేమాను విప్లవ్, అందె అంజయ్య, గ్యార భాస్కర్, ఎండి మతిన్ ,ఎండి ఖలీల్ ,గొడుగు దాసు ,నాగరాజు ,యాసారపు ప్రసాద్, మోరిగాడి అంజయ్య, సంగి నవీన్, సాయిని కళ్యాణ్ ,ఘనగానిరాజు, రాచర్ల సిద్దులు, దండు నాగరాజు,ఎండి అమీర్, చౌడబోయిన యాదగిరి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




భువనగిరిలో...

అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ పై తీర్మానం చేయాలి

- కులగణన ఆధారంగా మాదిగలకు తమ వాటా దక్కాలి
- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

అసెంబ్లీలో ఏబీసీడీ వర్గీకరణపై తీర్మానం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం మాదిగ సోదరులు 30 ఏండ్లుగా సుదీర్ఘ పోరాటం చేశారన్నారు.ఎస్సీలలో అత్యంత వెనుకబడిన పేద ప్రజల స్థితిగతులు చాలా దుర్భరంగా ఉన్నాయన్నారు.అందుకోసమే వర్గీకరణ కోసం ఎంతోమంది తమ జీవితాలను త్యాగం చేశారన్నారు.రాజ్యాంగం ద్వారా అందాల్సిన ఫలాలు సక్రమంగా అందడం లేదని 30 ఏండ్లుగా పోరాటం జరుగుతుందని, ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద ఉద్యమం ఎప్పుడు జరగలేదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వర్గీకరణ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారని గుర్తు చేశారు.ఆర్టికల్ 14 ప్రకారం ఆయా రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణలో వర్గీకరణ చేస్తామని ఆ తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని మాయమాటలు చెప్పిన సీఎం పాత రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారన్నారు.కమిషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. సీఎం రెండు నాలుకల ధోరణితో మాలలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ మాదిగ, మాలల మధ్య దుమారం లేపుతున్నారని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏబీసీడీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్ఠకు భూ పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు భూమి పరిశీలనకు తిరుమలగిరి మండల కేంద్రంలో పలుచోట్ల పరిశీలన చేసినట్లు గౌడ సంఘం సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు గిలకత్తుల రాము గౌడ్ తెలిపారు. 18వ శతాబ్దంలోనే నాటి రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరు సల్పిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను విగ్రహాల రూపంలో నేటి సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్,పరిటాల రవి గౌడ్,తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్,గిలకత్తుల రమేష్ గౌడ్,సాయి గౌడ్,నాతి వీరమల్లు గౌడ్,జలగం రామచంద్రంగౌడ్,మడిపల్లి అశోక్ గౌడ్,కారుపోతుల నరేష్ గౌడ్,గిలకత్తుల కిరణ్ గౌడ్, లేపాక్షి నరేష్ గౌడ్,ఉపేందర్ గౌడ్,కారుపోతుల శ్రీనివాస్ గౌడ్,కడెం లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- రూ.3కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామా లలో పనులు మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గుడిబండ గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా 22 లక్షల రూపాయలతో నిర్మించిన నాలుగు దుకాణాలను ప్రారంభించారు. నూతనంగా నిర్మిస్తున్న గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు, గుడిబండ గ్రామంలో కాలనీలో రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కాపుగల్లు గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 1000 మెట్రిక్ టన్నుల గోదాంను ప్రారంభించారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాపుగల్లు నూతన మండలం కోసం కృషి చేయాలని, కాపుగల్లు గ్రామం సర్వేశ్వరీపురం గ్రామంలో స్మశాన వాటిక లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని మృతదేహాలను రోడ్డు ప్రక్కన కూర్చున్నారని ఎమ్మెల్యే దృష్టికి మాజీ సర్పంచ్ తొండపు సతీష్ వెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ సొసైటీలు భివృద్ధికి కృషి చేస్తానని, త్వరలోనే సొసైటీలను లేదా స్థితిలోకి కొనసాగేలా చూస్తానని అన్నారు. సీడ్ హబ్ క్యాపిటల్ కోసం ఐడియాస్ వుంటే కృషి చేస్తాను అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. అందరం మండల పరిధిలోని చివరియాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సిసి రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని కొత్తగూడెం వెళ్లే లింకు రహదారికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని మంగళ్ తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల నాయకులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందర్రావ్, టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,, డీసీసీబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,పాండురంగారావు, పారా సీతయ్య, వరప్రసాద్ రెడ్డి, ఇర్ల సీతారాం రెడ్డి, అమర నాయిని వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్ లు కొత్త రఘుపతి, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నంబూరు సూర్యం, మదన్, జబ్బార్, ప్రసాద్, పూర్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



గురుకుల విద్యార్థి అస్వస్థతపై ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలి

నవతెలంగాణ-రాజపేట

రాజపేటలోని గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అధికార కాంగ్రెస్ తొత్తుగా వ్యవహరిస్తూ, విద్యార్థుల గురుకుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన బీఆర్ఎస్ నేతలను అడ్డుకొని గేటుకు తాళం వేయడం ఎంతవరకు న్యాయమని, కామన్ డైట్ ప్రారంభం సమయంలో విద్యార్థి అస్వస్థతకు బాధ్యత వహించాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజాపేట మండలకేంద్రంలో ఆ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామన్ డైట్ ప్రారంభించిన సందర్భంగా శనివారం రాజపేట సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమీకృత భోజనాల పేరిట చేసిన కార్యక్రమంలో అతిథులు వస్తున్న సందర్భంగా అతిథులపై పెట్టిన దృష్టి విద్యార్థులపై పెట్టకపోవడంతో, హంగు ఆర్భాటాలకు పోయి పిల్లలకు సరైన సమయంలో భోజనం ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ పెద్దల మన్ననలు పొందడానికి పిల్లల కడుపు మార్చారన్నారు.ఈ సందర్భంగా ఒక విద్యార్థి సరైన సమయానికి భోజనం లేక స్పృహ తప్పి పడిపోవడం జరిగిందన్నారు. ఇది చాలా దుర్మార్గమని దీనికి ప్రిన్సిపాల్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ గురుకులాల బాట మొదలుపెట్టడంతో అప్రమత్తమై ఎక్కడ లోపాలు బయట పడతాయనని సందర్శనలకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులను గేట్లకు తాళాలు వేసి బయట నుండి పంపించిన రాజపేట ప్రిన్సిపాల్ అధికార పార్టీ తొత్తుగా ప్రవర్తించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యను బోధించడంలో దృష్టి పెట్టాలి కానీ.... సమస్యలను తీర్చడానికి వచ్చిన నాయకులను లోనికి రానివ్వకుండా అడ్డుపడడం సరైనది కాదని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గురుకులాలకు మహర్దశ చేరుకుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ముఖ్య నాయకులు, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్, మదర్‌డెయిరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, బూరుగు నర్సిరెడ్డి, అంకతి సుదర్శన్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింహులు, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, సురేష్, గజ్జలరాజు, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.



కేంద్రీయ విద్యాలయాన్ని చివ్వేంల మండలంలో ఏర్పాటు చేయాలి

- తెలంగాణ యువజన సంఘం మండల అధ్యక్షులు చెరుకు నగేష్

నవతెలంగాణ-చివ్వెంల



కేంద్ర ప్రభుత్వం సూర్యాపేట జిల్లాకు ఇటీవల నూతనంగా మంజూరు చేసిన జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయ పాఠశాలను చివ్వెంల మండలంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ యువజన సంఘం మండల అధ్యక్షులు చెరుకు నగేష్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చివ్వెంల మండలానికి మూడు జాతీయ రహదారుల వసతి ఉండటంతో పాటు పాఠశాల భవన నిర్మాణానికి అనువైన ప్రభుత్వ భూములు ఉన్నాయని చెప్పారు. సూర్యాపేట జిల్లాకు అతి దగ్గరగా ఉన్న మండల కేంద్రానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకోని మండలంలో ఏర్పాటు చేసే విధంగా సహకరించాలని కోరారు. జవహర్ నవోదయ విద్యా పాఠశాలను జిల్లాకు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ యువజన సంఘం తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జీడీ ఫలితాలలో..

శిక్షణ పొందిన ముగ్గురు అభ్యర్థులు ఎంపిక

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఇటీవల ప్రకటించిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జీడీ ఫలితాలలో నల్గొండ జిల్లా పరిషత్ స్టడీ సెంటర్ ద్వారా శిక్షణ పొందిన 3 అభ్యర్థులు కానిస్టేబుల్‌గా ఎంపికైనట్లు జెడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో నల్గొండ జిల్లా, వేములపల్లి మండలం, శెట్టిపాలెం గ్రామానికి చెందిన కోడిరెక్క నవీన్ సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడని తెలిపారు.సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం, దిర్శించర్ల గ్రామానికి చెందిన పల్లి రాజేష్ సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపిక అయ్యాడని, అలాగే సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన ఎడవెల్లి వంశీ ఐడీపీఎల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడని తెలిపారు.



